మాజీ సర్పంచ్ శరవన్న మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య

వందల మందితో అంతిమయాత్ర

విశాలాంధ్ర, ఆస్పరి : కైరిప్పల గ్రామ మాజీ సర్పంచ్ శరవన్న మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామచంద్రయ్య అన్నారు. గురువారం కైరిప్పల గ్రామంలోని శరవన్న పార్థవదేహాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు నబిరసూల్, రాజా సాహెబ్, విరుపాక్షి, వృత్తి సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కారన్న, రాజశేఖర్‌లు సందర్శించి ఎర్రజెండాను కప్పి పుష్ప గుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా పి.రామచంద్రయ్య, బి.గిడ్డయ్యలు మాట్లాడుతూ కైరిప్పల గ్రామ సర్పంచ్‌గా మొదటిసారి పోటీ చేసిన శరవన్న స్వల్ప తేడాతో ఓడిపోయారన్నారు. 2013లో రెండవసారి సర్పంచ్‌గా పోటీ చేసిన శరవన్నకు ప్రత్యర్థి అభ్యర్థిగా పార్టీకి వర్గ శత్రువులు కీర్తిశేషులు బండ మీద వెంకటేశ్వర్లుని హత్య చేసిన కుటుంబం నుండి పోటీ చేయడం జరిగిందన్నారు. అయితే ఈ ఎన్నికలను పార్టీ నాయకత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చాలెంజ్‌గా తీసుకోని పనిచేయడంతో సర్పంచ్‌గా శరవన్న మంచి మెజారిటీతో సర్పంచ్‌గా గెలుపొందారు. ప్రజా క్షేత్రంలో వర్గ శత్రువులను ఎర్రజెండా ఓడించడం చాలా సంతృప్తి కలిగించిందన్నారు. అలాగే కైరుప్పల హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గా శరవన్న పని చేశారని, భార్య లక్ష్మమ్మ ఎంపీటీసీ మెంబర్ 600 ఓట్ల మెజారిటీతో గెలుపొంది రికార్డు సృష్టించారన్నారు. శరవన్న కుమారుడు ఉరుకుందు కూడా సొసైటీ ఎన్నికల్లో డైరెక్టర్‌గా గెలుపొందాడని ఇలా వారి కుటుంబం మొత్తం సీపీతోనే ముడిపడి ఉండి ఎన్నికల్లో గెలుపొందారన్నారు. మూడు నెలల నుండి వెన్నుపూస నొప్పితో బాధపడుతూ శరవన్న అనారోగ్యానికి గురై వారం రోజుల క్రితం కర్నూలులోనే ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా కోలుకోలేక రాత్రి 12 గంటలకు మృతిచెందడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్, రైతు సంఘం మండల అధ్యక్షులు అంజనేయ, సిపిఐ శాఖ కార్యదర్శి వీరేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బుగ్గరామేశ్వరస్వామి ఈఓపై సస్పెన్షన్ వేటు..

అవినీతిపై పలు దఫాలు ఆందోళనలు చేసిన సీపీఐ : అధికారుల చర్యలపై హర్షం

విశాలాంధ్ర ఓర్వకల్లు : కాల్వబుగ్గలోని బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానం ఈవో ప్రసాద్ అవినీతి అక్రమాలపై సిపిఐ ఓరకల్లు మండల సమితి ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనకు స్పందించిన దేవదాయ శాఖ అధికారులు ఈవో ప్రసాద్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు శుక్రవారం సిపిఐ ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్ ఒక ప్రకటనలో వర్షం వ్యక్తం చేశారు. దేవస్థాన ఈవోను సస్పెండ్ చేయడమే కాదని అతను స్వాహా చేసిన మొత్తం డబ్బును రికవరీ చేసి దేవస్థాన అభివృద్ధికి ఓర్వకల్లు మండల ప్రజల అభివృద్ధికి పాటుపడే విధంగా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులను కోరారు.

ఎర్రమలకొండలో వెలిసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానం ఎంతో ప్రసిద్ధి క్షేత్రం గాంచింది. ఈ క్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. దేవుని మాన్యం 202 ఎకరాల భూములు ఉన్నాయి. స్వామివారికి వచ్చిన ఆదాయాన్ని బ్యాంకులో జమ చేస్తారు. శ్రీ కాల్వబుగ్గ బుగ్గరామేశ్వర స్వామి దేవాలయంలో 2018 నుంచి 2024 వరకు డిఆర్ కెవి ప్రసాద్ కార్యనిర్వహణాధికారి (ఈఓ)గా పనిచేశారు. దాతల నుంచి విరాళాలు సేకరించి ఆలయ అభివృద్ధికి ఖర్చు చేసి మిగిలిన సొమ్మును బ్యాంకులో జమ చేస్తారు. ఆలయ భూముల వేలం వల్ల వచ్చిన పరిహారం సొమ్మును ఆలయ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. కానీ ఈవోగా విధులు నిర్వహిస్తున్న డిఆర్ కె వి ప్రసాద్ 2020లో హుసేనాపురం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో దేవస్థానం పేరిట వ్యక్తిగత ఖాతాను తెరచి దేవస్థానానికి వచ్చిన ఆదాయాన్ని తన సొంత ఖాతాలోకి మళ్ళించాడు. ఇటీవల గ్రీన్కో సంస్థ ఆలయ భూములలో హై టెన్షన్ విద్యుత్ టవర్లు నిర్మించారు. నష్టపరిహారంగా వచ్చిన సొమ్మును దేవస్థానం ఖాతాలో జమ చేయకుండా తన సొంత ఖాతాలో జమ చేసుకున్నాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఆలయ నిధులను దశలవారీగా ఖాతాలోంచి రూ. 1 కోటి 30 లక్షలు డబ్బులు డ్రా చేసి వాడుకున్నాడు. బదిలీల్లో భాగంగా ఉన్నతాధికారులు డిఆర్ కెవి ప్రసాద్ ను కాల్వబుగ్గ నుంచి యాగంటి దేవస్థానానికి బదిలీ అయ్యి అక్కడ బాధ్యతలు స్వీకరించాడు. ఈ వ్యవహారమంతా బయట పడుతుందోనన్న భయంతో అప్రమత్తమైన ప్రసాద్ 30-8- 2024న సదరు బ్యాంకు ఖాతాను క్లోజ్ చేశాడు. డిఆర్ కెవి ప్రసాద్ బాగోతాన్ని మీడియా వెలుగులోకి తేవడం సీపీఐ ఆందోళనలు చేపట్టడంతో దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రఘురాంతో అధికారులు సమగ్ర విచారణ చేపట్టి విచారణలో మొత్తం రూ.1.30 కోట్లు దోపిడీకి గురైనట్లు నిజాలను నిగ్గుతేల్చారు. అక్రమాలు నిర్ధారణ కావడంతో ఈఓను సస్పెండ్ చేశారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

విశాలాంధ్ర, తుగ్గలి: జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జొన్నగిరి, తుగ్గలి పోలీస్‌స్టేషన్లను వార్షిక తనిఖీ చేసి, పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు పురోగతిపై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరి శీలించారు. పాత గ్రేవ్,ఎక్సైజ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని,సమర్థవంతమైన నేర నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసులకు తెలిపారు. బాధితులు పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించి నప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ట్రైనీ డిఎస్పీ ఉష శ్రీ, సిఐలు ప్రసాద్, గుణశేఖర్ బాబు, పులిశేఖర్, జొన్నగిరి ఎస్సై జయశేఖర్, తుగ్గలి ఎస్ఐ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



విశాలాంధ్ర-దేవనకొండ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కర్నూలు జిల్లా 30 వ మహాసభలు నవంబర్ 12,13 తేదీల్లో ఆదోని పట్టణంలో జరిగే, విద్యార్థులు వేలాదిగా తరలివచ్చి, జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్‌కుమార్, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు నరసరావులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ మండల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు విద్యారంగాన్ని భ్రష్టు పట్టించాయని విమర్శించారు.బీజేపీ ప్రభుత్వం జాతీయ నూతన విద్యావిధానం పేరుతో విద్యా కాషాయీకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు తెరలేపుతుందని ఆరోపించారు. పాఠ్యపుస్తకాల్లో శాస్త్రీయ భావజాలాన్ని తొలగించి, అశాస్త్రీయ భావజాలాన్ని చేర్చి, విద్యార్థుల మెదళ్ళను మరింత అజ్ఞానంలోకి నెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు, భాస్కర్, మండల నాయకులు సురేంద్ర, రవితేజ, ఉమేష్, కళ్యాణ్, రామ్ చరణ్ పాల్గొన్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులుగా మధు, కార్యదర్శిగా భాస్కర్, ఉపాధ్యక్షుడు రవి, మల్లి,చరణ్య, ఉమేష్, సహాయ కార్యదర్శులుగా రాజు, కళ్యాణ్, రవితేజ మరో 12 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు.

భూ సమస్యలను పరిష్కరించాలి...

విశాలాంధ్ర-పత్తికొండ: రెవెన్యూ సబ్ డివిజన్‌లో భూ సమస్యలను పరిష్కరించాలని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనందాచారి డిమాండ్ చేశారు. శుక్రవారం లోక్ సత్తా పార్టీ ప్రతినిధి బృందం ఆర్డీవో భరత్ నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ రెవెన్యూ సబ్ డివిజన్ లో భూ సమస్యలు పేరుకు పోయాయని, భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో లోక్ సత్తా పార్టీ నాయకులు జయరాముడు, రఘు, రాముడు, దస్తగిరి, రంగన్న పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర, హెూళగుంద: మండలంలోని ఇంగలదహాళ్ లో శుక్రవారం సబ్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్ అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు అంగన్వాడిలో పౌష్టిక ఆహారానికి సంబంధించిన రిజిస్టర్, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు తప్పకుండా అందరికీ పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు సరైన మధ్యాహ్నం భోజనం వడ్డించాలని ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని అన్నారు. బీసీ హాస్టల్ తిరిగి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా అందించాలని హాస్టల్ వార్డెన్ శివుడును ఆదేశించారు. అలాగే ప్రభుత్వ చౌక డిపోలు తనిఖీ చేసి అవకతవకులు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.

ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తాం..



విశాలాంధ్ర నందవరం : నందవరంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి టిడిపి యువ నాయకులు, దేశాయ్ నెట్ వర్క్ అధినేత గురురాజ్ దేశాయి అన్నారు. నందవరం ఎస్సీ కాలనీలో జల్ జీవన్ మిషన్ పథకంతో ఇంటింటికీ త్రాగునీరు అందించే పథకాన్ని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రేమ్ కుమార్‌తో పరిశీలించారు. 39, 40 బూత్ లలో ఇంటింటికీ పైపులైన్ పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరి ఇంటికి తాగునిటీ కుళాయి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామన్నగౌడ్, దేశాయ్ యూత్ సభ్యులుపాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించి తీరాల్సిందే



విశాలాంధ్ర ఆదోని రూరల్: ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించి తీరాల్సిందేనని జిఎస్టి రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర అకాడమిక్ కమిటీ సభ్యులు మహాదేవప్ప డిమాండ్ చేశారు. ఆదోని, కౌతాళం మండలాల ఎస్టియు కార్యకర్తల సమావేశం శుక్రవారం ఆర్.జి.నగర్ ప్రాథమిక పాఠశాలలో ఆదోని మండల అధ్యక్షుడు చింతకుంట రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మహాదేవప్ప హాజరై ప్రసంగించారు. 12వ పిఆర్‌సిలో భాగంగా ఇప్పటివరకు కమిషన్ నియమించక పోవడం దారుణం అన్నారు. ఎస్టీయు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎంసీ. సుంకన్న, ఎస్టియు జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు రెసిడెన్షియల్ ట్రైనింగ్ సుదూర ప్రాంతాల్లో ఏర్పాటు చేసి తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ట్రైనింగ్ కేంద్రాలను జిల్లా కేంద్రంలోని నిర్వహించాలని పేర్కొన్నారు. జీవో నెంబర్ 117 తక్షణమే రద్దు చేసి ప్రాథమిక పాఠశాలలా బలోపేతం చేయాలని కోరారు. ఎస్టియు ఆర్థిక కమిటీ సభ్యులు రామాంజనేయులు, సత్యన్నా, సుధాకర్ బాబు,ఈరన్న, వెంకటేశులు, రామాంజనేయులు, ఆంజనేయ, లక్ష్మన్న, రాజా నాయక్, కోటేశ్వరయ్య తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబుకు వినతి పత్రం అందజేత



విశాలాంధ్ర కర్నూలు సిటీ: నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో కమిషనర్ ఎస్.రవీంద్రబాబుకి ఏఐటీయూసీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల దీర్ఘకాలికంగా అనేక సమస్యలతో సతమతమవుతున్నారని తక్షణం వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న 2సంవత్సరాల స్టిచ్చింగ్ చార్జీలు, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెగ్యులర్ కార్మికులకు యూనిఫామ్,కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులను వెంటనే ఇవ్వాలన్నారు. ఏపీజీఎల్ఐ బాండ్లు,హెల్త్ కార్డులు, రెగ్యులర్ కార్మికులుకు 2024 నుండి పెండింగులో ఉన్న డిఏ అరియర్స్ ఇవ్వాలన్నారు. ఆదివారం పూర్తిగా సెలవు దినముగా ప్రకటించాలన్నారు.పనిముట్లుసమస్య తీవ్రంగా ఉందని, వెంటనే వీల్ బాయిల్ చైర్స్, పుస్కర్ట్ బండ్లు ఇవ్వాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు విధుల్లో పాల్గొన్న పారిశుద్ధ కార్మికులకు ఎన్నికల భత్యం, 2024 సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే కార్మికులకు ఇవ్వాలన్నారు.కోవిడ్ 19 సమయంలో పనిచేసిన మలేరియా కార్మికులను అప్కస్‌లో చేర్చాలన్నారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పుల్లం మద్దిలేటి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ కార్మికులు లక్ష్మీనారా యణ, శ్రీను, రాముడు,రాజశేఖర్, సతీష్ పాల్గొన్నారు.

పౌష్టికాహార కమిటీ సమావేశం తనిఖీ

విశాలాంధ్ర, కోడుమూరు : వర్కూరు గ్రామంలో శుక్రవారం జరుగుతున్న గ్రామ ఆరోగ్య పౌష్టికాహార కమిటీ సమావేశాన్ని కో లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోడుమూరు వైద్యాధికారి డాక్టర్ శ్రీమంత్ మాదన్న తనిఖీ చేశారు. డాక్టర్ శ్రీమంతు మాదన్న మాట్లాడుతూ ప్రతి మొదటి,మూడవ శుక్రవారలలో ప్రతి సచివాలయుల అంగన్వాడి కేంద్రాలలో ఏఎన్ఎం (ఆరోగ్య కార్యకర్త)అంగన్వాడి కార్యకర్త,ఆశా కార్యకర్తల సమన్వయంతో మాతా,శిశు మరణాలను తగ్గించే నిమిత్తం గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు,వ్యాధి నిరోధక టీకాలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐదు మంది గర్భిణీ స్త్రీలు, బాలింతలకు 11రకాలు సంపూర్ణ పౌష్టికాహార కిట్స్‌లను వైద్యాధికారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదేవిధంగా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంలో భాగంగా మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత,చేతుల పరిశుభ్రత,నులిపురుగుల నివారణ గురించి వివరించారు.

భూ సర్వేలో తప్పులుంటే సరిదిద్దుతాం

విశాలాంధ్ర, హెూళగుంద: మండలంలోని భూరి సర్వే జరిగిన గ్రామాలలో ఏమైనా తప్పులు దొర్లి ఉంటే రైతులు గ్రామసభలు దరఖాస్తు చేసుకుంటే సరిదిద్దుతామని మంత్రి మౌర్య భరద్వాజ అన్నారు. ఇంగళ దాహాల్ లో శుక్రవారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభలు రైతులు భూ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే వీఆర్వోల ద్వారా విచారించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. అన్నదమ్ముల విభాగాల దస్తావేజు ప్రకారంగా ఏమైనా సమస్య ఉంటే చెప్పవచ్చని అన్నారు భూ సర్వే లో జరిగిన లోపాలను సరిచేయడానికి గ్రామసభ నిర్వహిస్తున్నామని రైతులు సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు పెట్టుకోవాలని అన్నారు. గ్రామసభలో డిఐ వేణు సూర్య, తాసిల్దార్ కే సతీష్, వీఆర్వోలు నాగరాజ్, దామోదర్ పాల్గొన్నారు

మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి కర్నూలు జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పాల్ శు శుక్రవారం కర్నూలులో గల దామోదరం సంజీవయ్య మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూల్స్, ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, ఉర్దు ఉన్నత పాఠశాల, టౌన్ మాడెల్ ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలో సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రత విద్యార్థుల సమస్యలను గురించి తెలుసుకొన్నారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

జలవనరుల శాఖ ఎస్‌సీగా బాలచంద్రారెడ్డి



విశాలాంధ్ర, జిల్లా పరిషత్ కర్నూల్ : జల వనరుల శాఖ కర్నూల్ సర్కిల్లో డిప్యూటీ ఎస్సీగా పనిచేస్తున్న బి.బాలచంద్రారెడ్డి శుక్రవారం ఎస్సీగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎస్సీగా పనిచేస్తున్న రెడ్డి శేఖర్ రెడ్డి అనంతపురం జిల్లాలోని తుంగభద్ర ఎగువ కాలువకు బదిలీ అయ్యారు. దీంతో వైయస్సార్ జిల్లా చిన్నపారుదలశాఖ ఈఈగా పనిచేస్తున్న బాలచంద్రారెడ్డి ఇటీవల డిప్యూటీ ఎస్సీగా ఇక్కడకు వచ్చి శుక్రవారం ఎస్సీగా పూర్తి బాధ్యతలు చేపట్టారు.

తగ్గని వరద నీటి ఉధృతి..

విశాలాంధ్ర-ఆలూరు : మండలంలోని గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు, వంకలు, పొంగి ప్రవహిస్తున్నాయి శుక్రవారం వాన తెరిపి ఇచ్చినప్పటికీ వరద నీటి ఉధృతి తగ్గలేదు. మొలగవల్లికి వెళ్లే రహదారిలో రెండో వాగు ప్రవాహంతో రాకపోకలు నిలిచిపోయాయి. అధిక వర్షం కారణంగా పంటలు నీట మునిగాయి. ఏ పంట చేతికి వచ్చే పరిస్థితి కనబడటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

పల్లెల అభివృద్ధే లక్ష్యంగా 'పల్లె పండుగ'



దేవనకొండ-విశాలాంధ్ర:- కప్పట్రాళ్ల గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పల్లె పండుగ కార్యక్రమాన్ని టీడీపీ సీనియర్ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, గ్రామ సర్పంచ్ చెన్నమ నాయుడు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీలను అమలు చేస్తున్నదన్నారు. పంచాయతీ కార్యదర్శి, నాగార్జున, సచివాలయ సిబ్బంది,ఎన్ ఆర్‌జిఎస్ సిబ్బంది, నాయకులు చింతామను రవికుమార్, లాలప్ప, చింపిరన్న, ఎర్రమల, లింగన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాలకు పూర్వవైభం

విశాలాంధ్ర, క్రిష్ణగిరి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పల్లె పండుగతో గ్రామాలకు పూర్వం తెచ్చినట్లు ఎంపీడీవో మోహన్ కుమార్ అన్నారు. శుక్రవారం కటారికొండ, పులిచెర్ల, కోయిలకొండ గ్రామాలలో పల్లె పండగ సందర్భంగా రూ.30 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్ జాకీర్ హుస్సేన్, ఏపీవో నాగ సులోచన, పంచాయతీ కార్యదర్శి సుమిత్ర, మంజుల, సర్పంచ్ లక్ష్మీఈశ్వరయ్య గౌడ్, ఉప సర్పంచ్ గంగన్న, పాల్గొన్నారు.

అట్టహాసంగా అభివృద్ధి పనులకు భూమిపూజ



విశాలాంధ్ర - పెద్దకడబూరు : కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ యువనేత రామ కృష్ణారెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరు మండలంలోని తారాపురం, రంగాపురం, చిన్న కడబూరు, మేకడోణ గ్రామాలలో రామకృష్ణారెడ్డి, రమాకాంతరెడ్డితో పాటు టీడీపీ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ నాయకులు విజయ్ కుమార్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తారాపురం, రంగాపురం గ్రామాలలో రూ. 5 లక్షల చొప్పున రెండు సీసీ రోడ్లు, చిన్నకడబూరు, మేకడోణ గ్రామాల్లో రూ. 10 లక్షల చొప్పున నాలుగు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన నిధులను దోచేశారని, గ్రామాలు బాగుంటే దేశం బాగుంటుందని నమ్మిన విజన్ కలిగిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు అని ప్రశంసించారు కార్యక్రమంలో సర్పంచ్ అనసూయమ్మ, ఏఈ ఖాదర్ బాషా, ఏపీఎం శ్రీనివాసులు, ఏపీఓ ఖాదర్ బాషా, టీడీపీ నాయకులు బొగ్గుల తిక్కన్న, మీ సేవ ఆంజనేయులు, తలారి అంజి, గోనుమాను నరసన్న, కలుగొట్ల లక్ష్మన్న, చుక్క నర్సయ్య, డొళ్ల రామాంజనేయులు, కల్లు లక్ష్మన్న, నరసప్ప, మహదేవ పాల్గొన్నారు.

ఎం.అగ్రహారంలో రెవెన్యూ గ్రామసభలు

విశాలాంధ్ర మద్దికెర : మండల పరిధిలో ఎం. అగ్ర హారంలో శుక్రవారం సర్పంచ్ బురుజుల విజయుడు ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సభ నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూములు రీ సర్వే నిర్వహించడం వలన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, రైతులు ఈ గ్రామ సభలో తమ సమస్యలను అధికారులకు విన్నవించి పరిష్కరించు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ రమేష్ యాదవ్, పెద్దన్న, అజ్జబోయిన పెద్ద వీరన్న, బి.ఆనంద్ కుమార్, సుధాకర్ చౌదరి, ఐ.రాముడు, టి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాయపాటి శ్రీనివాస్‌కు అరుదైన గౌరవం



విశాలాంధ్ర- కర్నూలు సిటీ : నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఐరోపా ఖండంలోని క్రొయేషియా దేశానికి చెందిన బాల్కనోఫంటాస్తిక అంతర్జాతీయ సంస్థకు గౌరవాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఒక్కో దేశం నుంచి ఒకరికి అవకాశం వస్తుండగా భారత దేశం నుండి తనను ఎన్నుకోవడం సంతోషంగా శ్రీనివాస్ తెలిపారు. ఐదేళ్ల నుంచి బాల్కనోఫంటాస్తిక సంస్థ నిర్వహించే అంతర్జాతీయ సదస్సులు, కార్యక్రమా లలో పాల్గొనడం వల్ల ఈ అరుదైన అవకాశం దక్కిందని తెలిపారు.

పాఠశాలకు నూతన భవనం నిర్మించాలి

విశాలాంధ్ర-ఆలూరు : ఆలూరు గిరిజన బాలికలకు పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని గురుకుల సెక్రెటరీ రమణమూర్తికు ఆలూరు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ వినతిపత్రం అందజేశారు. బాలికల 'ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్' సాధించిన విద్యార్థులు ఈ పాఠశాల ఉన్నారు.. కానీ ఈ పాఠశాలలో సరైన మౌలిక సదుపాయాలు లేవని తెలిపారు. సమస్యలన్నింటినీ పరిష్కరించి. గురుకుల పాఠశాలకు బాలికలకు బాలురకు వేరు వేరు నూతన భవనాలు ఏర్పాటుచేసి మెరుగైన వసతులు కల్పించాలని కోరారు.

క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర క్రిష్ణగిరి : వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కబడ్డీ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు గ్రామ పెద్దలు, దాతలు నగదు బహుమతులు శుక్రవారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అంగరంగ వైభవంగా వాల్మీకి మహర్షి జయంతిని గురువారం నిర్వహించామన్నారు. ఈ వేడుకలు సందర్భంగా గ్రామంలో అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. 30 కబడ్డీ జట్లు పాల్గొని పోటీలో తలపడ్డాయి. రెండు రోజులుగా కొనసాగిన క్రీడ పోటీల్లో మొదటి విజేతగా చిట్యాల జట్టుకు 30వేలు, రెండవ విజేతగా మిద్దెపల్లె జట్టుకు 20వేలు, మూడవ విజేతగా గుడిమీరాళ్ళ జట్టుకు 10వేలు, నాలుగవ విజేతగా డోన్ గవర్నమెంట్ కాలేజీ జట్టుకు రూ. 5వేలు గెలుపొందిన విజేతలకు గ్రామ పెద్దలు దాతలు నగదును అందించినట్లు తెలిపారు.

న్యాయవాదులు కీలకపాత్ర వహించాలి

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం కర్నూల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రొఫెసర్ జి .ఎన్. సాయిబాబా సంస్మరణ సభ కర్నూల్ బార్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. కర్నూలు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిఎస్ .రవికాంత్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ పి.రవి గువేరా సమాజంలో ప్రజల హక్కుల కాలరాస్తున్న సమయంలో న్యాయవాదులు కీలకపాత్ర వహించి పరిరక్షించాలని, అందుకే మరణించేవరకు ప్రొఫెసర్ జి.ఎన్.సాయి బాబా ప్రజల పక్షాన ఉండి అనేక రకమైన పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలు సాధించాలన్నారు. సమావేశంలో సీనియర్ న్యాయవాదులు వై .జయరాజ్, ఓంకార్, ఏ. మాదన్న, బి చంద్రుడు, నిత్యజీవన్ రాజ్, పి. దస్తగిరి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్... రూ.21 లక్షల ద్విచక్ర వాహనాలు స్వాధీనం



విశాలాంధ్ర-ఆదోని క్రైమ్: ద్విచక్ర వాహనాల దొంగని అరెస్టు చేసి రూ. 21.53 లక్షలు విలువచేసే 23 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఆదోని డీఎస్పీ సోమన్న తెలిపారు. శుక్రవారం స్థానిక ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో డీఎస్పీ సోమన్న, పట్టణ సిఐ శ్రీరామ్ విలేకర్లతో కేసు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని రాంజల రోడ్డులో అనుమానస్పదంగా ఏపీ 21 సిసి 4975 మోటార్ సైకిల్‌పై ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండగా రికార్డులు చూపించమని అడగగా డోన్ మండలం కొత్తబురుజు గ్రామానికి చెందిన ముంగ పెద్ద రంగనాయకులు అలియాస్ కొమరం పులి 4 నెలల క్రితం బ్రాహ్మణకొట్కూరులో ద్విచక్ర వాహనాన్ని దొంగలించాడని ఒప్పుకున్నాడు. నిందితుడిని అదుపులో తీసుకొని విచారించగా రణమండల ఆంజనేయస్వామి గుడి మెట్ల వద్ద పార్క్ చేసిన ఐదు మోటర్ సైకిల్లు, చిన్న శక్తి గుడి దగ్గర రావణకాష్ట జరుగు సమయంలో ఐదు మోటర్ సైకిల్లు, కొత్త ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఎంట్రన్స్ వద్ద 12 మోటర్ సైకిళ్లను దొంగలించామని నిందితుడు తెలిపాడు. నాలుగు కేసుల్లో రూ.21,53000 విలువచేసే 23 మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై గొర్రెలు, పొట్టేలు, మేకలు దొంగతనాల పది కేసులు ఉన్నాయని డిఎస్పి తెలిపారు. సిఐ శ్రీరామ్, ఎస్సై రామస్వామి, సిబ్బందిని అభినందించారు.

ఇంటర్నీస్‌కు బి.ఎల్.ఎస్ శిక్షణ ముగింపు

విశాలాంధ్ర కర్నూలు వైద్యశాల: కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం ఇంటర్నేస్ బిఎల్ఎస్ శిక్షణ కార్యక్రమం ముగిసినది. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టి నరసింహ పాల్గొన్నారు .అనస్తీసియా విభాగంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆదేశాల మేరకు ఇంటర్నీస్‌కు బేసిక్ లైఫ్ సపోర్ట్ స్కిల్స్‌పై జరుగుతున్న శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా హాజరైన ఆమె మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో బి.ఎల్.ఎస్ స్కిల్స్ వినియోగించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు. 265 మంది ఇంటర్నెట్‌కు శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో అనస్థీషియా ప్రొఫెసర్ అండ్ హెచ్.వో.డి. డాక్టర్ జి.విశాల, అసోసియేట్ ప్రొఫెసర్ డా.శ్రీలత, పీడియాట్రిక్ ప్రొఫెసర్ డాక్టర్.రవీంద్ర, కార్డియాలజీ అసిస్టెంట్ డా. ప్రశాంత్ పాల్గొన్నారు.

ఉపసర్పంచులు వార్డు మెంబర్లకు శిక్షణ

విశాలాంధ్ర సి.బెళగల్. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల ఉపసర్పంచులు వార్డు మెంబర్లకు ఎంపీపీ బొంతల మునెప్ప అధ్యక్షతన సి.బెళగల్ లోని మండల అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం గ్రామాల్లో వీధిలైట్లు, శానిటేషన్ గ్రామాల్లో సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలి అనే విషయాలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈఓఆర్డి స్వామి మాట్లాడుతూ సర్పంచ్ ప్రజల భాగస్వామ్యంతో సమస్యలను గుర్తించి ఎలా పరిష్కరించుకోవాలి అనే వాటిపై అవగాహన కల్పించారు. మండల అభివృద్ధి అధికారి రాణెమ్మ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు పాల్గొన్నారు

డాక్యుమెంట్ పోయినది..

బి.రమాదేవినాయక్ తండ్రి బి.పుల్యా నాయక్ (లేట్) ఇంటినెం: 76-100-3-3-సీ-1-2-ఎ గోపీనగర్ కల్లూరు కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్ మాకు సంబంధించిన ప్లాట్ ఒరిజనల్ డాక్యుమెంట్ పత్రాలు 9.10.2024న అనగా గురువారం బి.తాండ్రపాడు బస్‌స్టాప్ వద్ద బస్సుకోసం వేచి చూస్తూ బస్సురాగానే డాక్యుమెంట్ పత్రాలకు చెందిన బ్యాగులను మరచిపోయి బస్సు ఎక్కడం జరిగింది. తిరిగి వచ్చి చూడగా బ్యాగు పోయింది. అందులో ప్లాట్‌కు చెందిన ఒరిజనల్ డాక్యుమెంట్ నంబరు 616/ 2014 పోయినవి. ఎవరికైనా దొరికినచో 9392561989కు ఫోన్ చేసి ఇవ్వాల్సిందిగా మనవి చేసుకుంటున్నాము.

WANTED

Ap Transco నందు లైట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు కింద కనబరచిన Skilled Worker కావలెను

132 kvss మాధవరం

Skilled(ITI Elec) SC (catagari) Age 18 to 35 years

15 రోజుల్లో తమ బయోడేటాను ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

The Circle Inspector, APTS Office Of The SE/Operation APSPDCL,kurnool-518003Ap

G.భాస్కరెడ్డి, కాంట్రాక్టర్

Cell No. 9703732540

ఎంబిబిఎస్ (MBBS) సర్టిఫికెట్స్ పోయినవి

కర్నూలు జిల్లా కోడుమూరు మండలం కోడుమూరు పట్టణానికి చెందిన మాధవి ఉప్పర D/O వెంకటేశ్వర్లు ఉప్పర, ఇంటి నెంబర్ 18-183 డి.కొండపేట, కోడుమూరు గ్రామం, కోడుమూరు మండలం కర్నూలు జిల్లా అయిన మా అమ్మాయికి చెందిన ఎంబిబిఎస్ (MBBS) ఒరిజినల్ సర్టిఫికెట్ కోడుమూరులోని మా ఇంటి వద్ద నుండి కొత్త బస్టాండ్ సెంటర్లో జిరాక్స్ కోసం వెళ్తుండగా ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి. ఎవరికైనా దొరికినచో క్రింద కనపరిచిన అడ్రస్‌కు తెలియజేయగలరు. సెల్ : 8499831592

ఇట్లు

మాధవి ఉప్పర, D/O వెంకటేశ్వర్లు ఉప్పర

ఇంటి నెంబర్ 18-183-డి

కొండపేట, కోడుమూరు (పోస్ట్)

కోడుమూరు మండలం, కర్నూలు జిల్లా

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 19, అక్టోబరు 2024

కైరుప్పల గ్రామ మాజీ సర్పంచ్ బి.శరవన్న మృతికి

.. సీపీఐ జిల్లా సమితి సంతాపం

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు ఆస్పరి మండలం కైరుప్పల గ్రామ సీపీఐ నాయకులు మాజీ సర్పంచ్, కామ్రేడ్, బి.శరవన్న అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం,గ్రామంలో పార్టీ అభివృద్ధికి చాల పట్టుదలతో కృషి చేశారని సీపీఐ జిల్లా సమితి తరుపున సంతాపం సానుభూతిని తెలియచేస్తున్నట్లు సీపీఐ జిల్లాకార్యదర్శి బిగిడ్డయ్య ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. శరవన్న అనారోగ్యంతో మృతి చెందడం పార్టీకి తీరని లోటన్నారు. మొదటిసారి గ్రామ సర్పంచ్ గా పోటీ చేసినప్పుడు స్వల్ప తేడాతో శరవన్న ఓడిపోవడం జరిగిందన్నారు. 2013లో రెండవసారి సర్పంచ్‌గా పోటీ చేసినప్పుడు ప్రత్యర్థి అభ్యర్థిగా పార్టీకి వర్గ శత్రువులు బండమీద వెంకటేశ్వర్లు ని హత్య చేసిన కుటుంబం నుండి పోటీకి దిగినా పంచాయతీ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగాయన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ నాయకత్వం చాలెంజ్‌గా తీసుకొని పనిచేయడం జరిగింది. శరవన్న సర్పంచ్‌గా గెలుపొందారు. ప్రజా క్షేత్రంలో వర్గ శత్రువులను ఓడించడం,చాల సంతృప్తి కలిగించింది. జీవితంలో ఈ ఎన్నికలు మర్చి పోలేనివి, శరవన్న కైరుప్పల హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గా పనిచేశారు. భార్య లక్ష్మమ్మ ఎంపీటీసీ మెంబర్ 600 ఓట్ల మెజారిటీతో గెలుపొందిందన్నారని తెలిపారు. కుమారుడు సొసైటీ డైరెక్టర్ గా గ్రామంలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు.గత మూడు నెలల నుండి వెన్నుపూస నొప్పితో బాధపడుతూ, అనారోగ్యానికి గురై చికిత్స పొం దుతూ గురువారం రాత్రి 12 గంటలకు కర్నూలు ఆసుపత్రిలో మృతి చెందారని తెలిపారు. శరవన్న మృతికి సీపీఐ జిల్లా సమితి తరుపున ప్రగాఢ సంతాపాన్ని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

శరవన్న పార్టీకి తీరనిలోటు..

కె.జగన్నాథం... సీపీఐ నాయకులు, మాజీ సర్పంచ్ బిశరవన్న మృతి పార్టీకి తీరనిలోటని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శరవన్న సర్పంచ్‌గా గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషిచేశాడన్నారు. రైతు కుటుంబంలో పుట్టిన పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషచేశారన్నారు. శరవన్న మృతికి సంతాపం తెలియచేస్తూ, కుటుంబానికి సానుభూతిని తెలియచేశారు.

నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్‌లు

- లక్షల రూపాయలు వృథా
- మందుబాబులకు ఆవాస కేంద్రాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : వెల్దుర్తి, ఉలిందకొండలలో లక్షల రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్‌లు నిరుపయోగంగా మారిపోయాయి. బస్టాండ్‌లు మందుబాబులకు అవాసకేంద్రాలుగా మారాయి. వెల్దుర్తి నుండి ప్రతి నిత్యం వందలాది మంది డోన్, కర్నూలు, బేతంచెర్ల, కోడుమూరుకు ప్రయాణం చేస్తుంటారు. అనేక మంది ఉపాధి కోసం కర్నూలుకు ఉదయం బస్సులో పోయి సాయంత్రం ఇంటికి చేరుకుంటారు. ఇలా నిత్యం రద్దీగా ఉండే పాతబస్టాండ్‌లో బస్సులు నిలుపు చేయడం వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి లోనైతున్నారు. ఆటోలు, బస్సులు, మైనింగ్‌తో వచ్చే లారీలతో పాతబస్టాండ్ రద్దీగా ఉంటుంది. ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన బస్టాండ్‌లోకి బస్సు కొన్ని సంవత్సరాల నుండి కనీసం తొంగి కూడా చూడటం లేదు. పాతబస్టాండ్, పోలీసుస్టేషన్‌కు అత్యంత సమీపంలో ఉండే కొత్తబస్టాండ్ నిరుపయోగంగా మారింది. దీనికితోడు ఇటీవల కొన్ని రోజుల నుండి కొత్తబస్టాండ్ సమీపంలో ఉండే పోలీసుస్టేషన్ వద్ద బస్సులు అపవద్దని పోలీసులు చెప్పడంతో అక్కడ స్టాపింగ్ వద్ద వేచి ఉండే విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అదే బస్టాండ్ ఉంటే బస్టాండ్‌లో వేచి ఉండి బస్సు ఎక్కేందుకు అవకాశం ఉంటుందని ప్రజలు అం టున్నారు. దీనికి తోడు వేసవి, వర్షాకాలంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ ఉపయోగంలో ఉంటే ప్రయాణికులు బస్సు ఆలస్యం అయినా అక్కడ వేచి ఉండేందుకు, వేసవి, వర్షం కాలంలో తలదాచుకు నేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలాగు ఉలింద కొండలో కూడా బస్టాండ్ నిర్మించినా ఏమాత్రం ఉపయోగం లో లేకుండా పోయి నిరుపయోగంగా మారింది.దీంతో బస్టాండ్‌లు అనాథలకు, చికటి పడితే మందుబాబులకు అవస కేంద్రాలుగా మారాయి. చెట్లు గుంపులుగా పెరిగి చిట్టటడవిని తలపిస్తుంది. ఆర్టీసి అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని లక్షల రూపాయలు ఖర్చుచేసి నిర్మించి బస్టాండ్‌లను ఉపయోగంలోకి తెచ్చేందుకు కృషిచేయాల్సిన అవసరం ఉంది

ప్రతిభ కనపరచిన పిల్లలకు చెక్కులు అందజేత

విశాలాంధ్ర-నంద్యాల: జిల్లాలోని హెూంగార్డ్ కుటుంబాల విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా, స్ఫూర్తిగా నిలవాలని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా కోరారు. 2023-2024 సంవత్సరంలో పది, ఇంటర్ పరీక్షల్లో 80శాతం, అంతకంటే ఎక్కువ శాతం ప్రతిభ కనబరిచిన 26 మందికి రూ.2 వేల చొప్పున, మరికొందరికి రూ.వెయ్యి చొప్పున మొత్తం రూ.46 వేలను ప్రోత్సాహకరంగా జిల్లా హెూంగార్డ్స్ వెల్ఫేర్ ఫండ్ నుండి చెక్కులను జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెూం గార్డ్ కుటుంబాలను, పిల్లలను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, విద్యార్థులకు ఇచ్చే ఈ చిరు కానుకలు మీకు ముందున్న జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు ప్రోత్సాహకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు హెూంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐలు నాగభూషణం, మంజునాథ్ పాల్గొన్నారు.

ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లకు రెండ్రోజుల శిక్షణ

విశాలాంధ్ర, జిల్లా పరిషత్ కర్నూల్ : కర్నూల్ రూరల్ మండల పరిధిలోని, ఉప సర్పంచ్లకు, వార్డ్ మెంబర్లకు రెండురోజుల శిక్షణను కర్నూలు ఎంపీపీ హాలో శుక్రవారం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమా నికి జెడ్పీ సీఈవో జి.నాసారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో వనరులను ఉపయోగించుకుని సంపద సృష్టించే మార్గాలను అన్వేషించాలని, ద్వారా గ్రామీణ అభివృద్ధిని కృషి చేయాలని కోరారు. గ్రామీణ పాలనపై రెండురోజుల శిక్షణను ప్రజా ప్రతినిధులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కర్నూలు ఎంపీడీవో రఘునాథ్, ఈఓ ఆర్‌డి అనురాధ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రంగస్వామి పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రైడే పై అవగాహన ..

విశాలాంధ్ర, మద్దికెర : జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు శ్రీలక్ష్మి, రాగిణిల ఆదేశానుసారం మద్దికెర కేంద్రంలో ఫ్రైడే డ్రైడేపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ మలేరియా నివారణకు సమాజ భాగ స్వామ్యం తోనే సాధ్యమని, ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే నిర్వహించాలని తెలిపారు. ఇంటిలోని నీటి తొట్టెలను వారానికొకసారి శుభ్రం చేసు కోవాలని, వాడిన కొబ్బరి చిప్పలు, పనికిరాని వస్తువులు తీసివేయాలని నీరు నిల్వ ఉన్నచోట ప్రదేశాలు మట్టితో కప్పివేయాలని, పనికిరాని టైర్లు తీసివేయాలని, పూల కుండీలోని నీటిని తొలగించుకోవాలని, తీవ్ర జ్వరం, తలనొప్పి కీళ్లు, కండరాల నొప్పి ,వికారం, అలసట మొదలగు లక్షణాలు ఉన్నచో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ప్రజలు దోమలు కుట్టకుండా, పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమతెరలు వాడాలని, సాయంత్రం ఇంటి ఆవరణలో వేపాకు పొగ వేసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా వర్షాలు అధికంగా కురు స్తున్న కారణంగా సీజనల్ వ్యాధులు అయినా అతిసారా, వాంతులు, విరేచనాలు వైరల్ జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్న కారణంగా, నీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని, ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా మూతలు మూయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్యనారాయణ , ఆరోగ్య కార్యకర్తలు నాగమణి, గాయత్రి, లక్ష్మి, అంజలి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ ఓపెన్ స్కూల్ 10వ తరగతి ఇంటర్మీడియట్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

జిల్లా విద్యాశాఖ అధికారి కే సామ్యూల్

విశాలాంధ్ర, కర్నూల్ ఎడ్యుకేషన్ : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏ పీ ఓ ఎస్ ఎస్) ద్వారా 2024 25 విద్యాసంస్థలకు సంబంధించి 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ తరగతుల్లో అడ్మిషన్లు పొందడానికి ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా అక్టోబర్ 25తారీకు వరకు చెల్లించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి కే సామ్యూల్ శుక్రవారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది 14 సంవత్సరాల నుంచి వారు ఎవరైనా పదవ తరగతి నందు అడ్మిషన్ పొందవచ్చును 15 సంవత్సరాలు నిండిన పదవ తరగతి పాస్ అయిన వారు ఎవరైనా ఇంటర్మీడియట్ నందు అడ్మిషన్ పొంది ఒకే సంవత్సరంలోనే ఇంటర్మీడియట్ పూర్తి చేసుకోవచ్చు.

అభ్యర్థులు స్వయంగా ఇంటర్నెట్ మీసేవ ఏపీ ఆన్లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తు తో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు రెండు సెట్ల జిరాక్స్ కాపీలను ఎంపిక చేసుకున్న స్టడీ సెంటర్‌లో అందజేసి దరఖాస్తులను కన్ఫర్మేషన్ చేయించుకోవాలని జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో కన్ఫర్మేషన్ అయిన తర్వాత అభ్యర్థి ఫోన్స్ సెంటర్‌కు వచ్చి మెసేజ్ ఆధారంగా అభ్యర్థి స్వయంగా ఆన్లైన్ ద్వారా అడ్మిషన్ ఫీజు చెల్లించవలెను అడ్మిషన్ పొందిన వారు స్టడీ సెంటర్ వారు సెలవు దినాల్లో నిర్వహించు 30 పీసీపీ తరగతులకు హాజరు కావాల్సి ఉంటుంది అదనపు సమాచారం కొరకు వెబ్‌సైట్‌లో లేదా మీకు సమీపంలో ఉన్న ఓపెన్స్ స్కూల్ స్టడీ సెంటర్‌ను కానీ లేదా జి.చంద్ర భూషణరావు ప్రభుత్వ పరీక్షల సహాయ సంచాలకులకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం, కర్నూల్ సంప్రదించాలని తెలియజేశారు.

నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర మద్దికెర : మద్దికెర పోలీసు స్టేషన్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఐపియస్ శుక్రవారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీసుస్టేషన్‌లో నమోదైన పెండింగ్ కేసులు, వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తులు, వాటి పురోగతిపై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.

పోలీసుస్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాలపై, మహిళ చట్టాలపై, నూతన చట్టాలపై ప్రతి గ్రామానికి వెళ్ళి ప్రజలకు అవగాహన చేయాలన్నారు. ఎస్పీ వెంట పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య, ట్రైనీ డిఎస్పీ ఉషశ్రీ, సిఐలు ప్రసాద్, గుణశేఖర్ బాబు, పులిశేఖర్, మద్దికెర ఎస్సై విజయకుమార్ నాయక్ తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధిలో సభ్యులే కీలకం

విశాలాంధ్ర-పెద్దకడబూరు : గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతీ సభ్యులు కీలకపాత్ర అని ఎంపీడీఓ జయరాముడు స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఉప సర్పంచులకు, వార్డు సభ్యులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి, గ్రామ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనలో సభ్యులదే కీలకపాత్ర అని తెలిపారు. గ్రామ పంచాయతీలలో సాధారణ కనీస పరిపాలన విధానం, ఏపిపిఆర్ చట్టం 1994 యొక్క ముఖ్య నిబంధనలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం మరియు వ్యర్థాల నిర్వహణ, త్రాగునీరు సరఫరా ఎలా చేయాలో వివరించారు. అలాగే లే ఔట్ మరియు బిల్డింగ్ ప్లాన్ నిబంధనలు, పంచాయతీ ఆస్తులు, వీది దీపాలు మరియు విద్యుత్ బిల్లుల నిర్వహణ, గ్రామ పంచాయతీలలో ఆర్థిక నిర్వహణ వంటి అంశాలపై శిక్షణా తరగతులలో వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, ఆయా గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని ఎన్‌కౌంటర్ చేయాలి

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: సికింద్రాబాద్ ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తిని ఎన్‌కౌంటర్ చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజ్జాల లింగన్న డిమాండ్ చేశారు. శుక్రవారం బీజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముత్యా లమ్మ గుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ముష్కరుడిని ఎన్కౌంటర్ చేయాలని అలాగే మెట్రో పోలీస్ హెూటల్లో ఒకేసారి 150 మంది బసచేసిన ముష్కరులను అందరిని ఉరితీయాలని వారికి ఎలాంటి అనుమతి లేకుండా ఆశ్రమం కల్పించిన యజమానికి యావజ్జీవ కారాగార శిక్ష విధించాలని ఇక మీదట ఏ ముష్కరుడు కూడా ఇలాంటి పనులకు పోకుండా వారికి కఠినమైన శిక్షలు విధించి సనాతన హిందూ దేవాలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పైన ఉన్నదని పేర్కొన్నారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

రైతులకు మినుము విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర-వెలుగోడు: రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ శుక్రవారం మినుము విత్తనాలను పంపిణీ చేశారు. వెలుగోడు రైతు సేవ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ, ఆత్మకూరు ఏడి ఆంజనేయ ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ విబిఎన్-8 రకం మినుము విత్తనాలను వెలుగోడు రైతు సేవ కేంద్రం నందు రైతులకు పంపిణీ చేశారు.రబీలో సాగు చేసే పంట విత్తనాలను కచ్చితంగా ట్రైకోడెర్మా విరిడి లేదా రైజోబియం 10 గ్రాములు కేజీ విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్,డీఈవో కార్యాలయం టెక్నికల్ ఏవో కళ్యాణ్, వ్యవసాయ విస్తరణ సిబ్బంది నాగమణి, రామలక్ష్మి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచండి

- విక్టోరియా రీడింగ్ రూమ్ సేవలను విస్తృతపరచండి
- కలెక్టర్ రాజకుమారి గణియా

విశాలాంధ్ర-నంద్యాల: గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమయ్యే ఆధునిక పుస్తకాలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ జి.రాజ కుమారి గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి లైబ్రరీయన్ ఆదేశించారు. శుక్ర వారం నంద్యాల పట్టణం పద్మావతినగర్‌లో ఉన్న పింగళి సూరన స్మారక శాఖ గ్రంథాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి రోజు గ్రంథాలయానికి ఎంతమంది పాఠకులు వస్తున్నారు, డిమాండ్ మేరకు పుస్తకాలు తెప్పిస్తున్నారా లేదా అని ఇన్‌చార్జి లైబ్రరీను ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయింపు జరిగిన వెంటనే పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను తెప్పించి అభ్యర్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రంథాలయంలో కంప్యూటర్ సిస్టంలు కూడా తక్కువగా ఉన్నాయని ఆన్లైన్ పరీక్షలకు ప్రిపేర్ ప్రిపేర్ అవ్వడానికి అవసరమయ్యే కంప్యూటర్ సిస్టములను కూడా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. గ్రంథాలయ భవనం పాక్షికంగా దెబ్బతినిందని, ఫ్లోరింగ్ కూడా మరమ్మత్తులు చేయాల్సి ఉందని సంబంధిత పనులు పూర్తి చేసుకోవాల్సిందిగా ఆదేశించారు.. అలాగే ఆర్టీసీ బస్టాండ్ వెనుక భాగంలో ఉన్న విక్టోరియా రీడింగ్ రూమును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. విక్టోరియా రీడింగ్ రూం ఎప్పుడు స్థాపించారు, బైలాస్‌లో వున్న అంశాలు సంబంధిత వివరాలన్ని అందజేయాలని నంద్యాల ఆర్డీఓ మల్లికార్జున్ రెడ్డి ని కలెక్టర్ ఆదేశించారు. భవనానికి సంబంధించిన స్థలాల వల్ల ఎంత ఆదాయం వస్తుంది, ఆడిట్ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రీడింగ్ రూమ్ సేవలు మరింత విస్తృత పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, నంద్యాల అర్బన్ తాసిల్దార్ కలెక్టర్ వెంట ఉన్నారు.

నందికొట్కూరులో మళ్లీ మొదలైన పొలిటికల్ మద్యం వార్

విశాలాంధ్ర-నందికొట్కూరు: నూతన మద్యం దుకాణాలు గురువారం నుండి తెరుచుకున్నాయి. మద్యం దుకాణాలను దక్కించుకున్న యజమానులు మద్యం ప్రియులకు బంపరాఫర్ ఇస్తున్నారు. ఎమ్మార్పీ రేటు కంటే తక్కువ ధరకు మందు అందిస్తున్నారు. దీనితో మందు బాబులు పండగ చేసుకుంటున్నారు. నంది కొట్కూరు పరిధిలో ప్రభుత్వం మొత్తం 10 మద్యం దుకాణాలు కేటాయించిది. అధికార పార్టీకి చెందిన వారే ఎక్కువ దుకాణాలను దక్కించుకున్నారు. అయితే ఇక్కడే పొలిటికల్ మద్యం వర్గపోరు మొదలైంది. నందికొట్కూరు రూరల్ పరిధిలో ప్రభుత్వం రెండు మద్యం దుకాణాలను కేటాయించింది. అయితే ఇందులో ఒకటి టీడీపీ నాయకులు మాండ్ర శివనంద రెడ్డి వర్గం, మరొకటి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి వర్గం లక్కీ డిప్‌లో దక్కించుకున్నారు. బైరెడ్డి వర్గం వారు కొణిదెల గ్రామంలో బుధవారం రాత్రి మద్యం దుకాణం తెరిచారు. మొదటి రోజు ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు జరిపారు. అయితే వారికి పోటీగా గురువారం మాండ్ర వర్గం కొణిదేల లోనే మద్యం దుకాణం గురువారం ప్రారంభించారు. బైరెడ్డి వర్గం సీసా పై రూ.10 నుంచి రూ.20 వరకు రేట్ తగ్గించి అమ్మకాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న చుట్టు గ్రామాల మందు బాబులు కొణిదేల గ్రామానికి పోటెత్తారు. ఈ విధంగా బైరెడ్డివర్గం రేట్లు తగ్గించి ఇవ్వడంతో మందుబాబులు బైరెడ్డి రాజశేఖరెడ్డికి జేజేలు కొడుతున్నారు.

కలర్ డాప్లర్ టు డికో కార్డియోగ్రఫీ మిషన్ కొనుగోలుకు గడువు పెంపు

విశాలాంధ్ర, కర్నూలు వైద్యశాల: కలర్ టాబ్లెట్ బిగ్ కార్డియోగ్రఫీ మిషన్ కొనుగోలు కోసం కర్నూలు మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో పిలిచిన టెండర్ యొక్క గడువు నేటితో ముగిసినది. అయితే జాయింట్ కలెక్టర్ మరియు డిపిసి ఆదేశాల మేరకు ఈ గడువును ఈ నెల 26 వరకు పొడిగించినట్లు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు..

ఇంటర్మీడియట్ ఫీజు గడువుకు ఈనెల 21 నుంచి వచ్చే నెల 11వ తేదీ వరకు అవకాశం

విశాలాంధ్ర, కర్నూల్ ఎడ్యుకేషన్ : ఇంటర్ పరీక్ష ఫీజు ఈనెల 21 నుంచి వచ్చే నెల 11వ తేదీ లోపల చెల్లించాలని ఆర్ఐఓ గురవైశెట్టి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేయి రూపాయలు ఫైన్‌తో నవంబర్ 12 వ తారీకు నుంచి 20 వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ప్రాక్టికల్స్ త్రీ పేపర్స్ జనరల్ ఒకేషనల్ కోర్స్ మొదటి సెకండ్ ఇయర్ 600 రూపాయలు చెల్లించాలన్నారు. ప్రాక్టికల్స్ ఫర్ జనరల్ కోర్సెస్ మొదటి రెండవ వోకేషనల్ కోర్సు కు 275 మాత్రమే చెల్లించాలన్నారు ఒకేషనల్ బ్రిడ్జి కోర్స్ సబ్జెక్ట్స్ ఇంక్లూడింగ్ మ్యాథమెటిక్స్ ఫర్ బైపిసి స్టూడెంట్స్ 165 రూపాయలు చెల్లించాలన్నారు.

కర్నూల్, నంద్యాల జిల్లాలలో చోరీలకు పాల్పడ్డ నిందితుడు అరెస్టు

- రెండేళ్లుగా తాళం వేసిన ఇళ్ళలో దొంగతనాలు
- 43 తులాల బంగారు నగలు, 279.7 తులాల వెండి నిందితుడి నుండి స్వాధీనం
- ఇద్దరు నిందితులు పరారీ ... గాలింపు

విశాలాంధ్ర-కర్నూలు క్రైమ్ : కర్నూల్ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు కర్నూలు టౌన్ డిఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పడిన స్పెషల్ టీంసిఐ శ్రీధర్, మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై మన్మథ విజయ్, నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై చంద్ర శేఖర్ రెడ్డి సిబ్బంది శ్రీనివాసులు, కృష్ణ,నాగేశ్వర రావు, తులసి,ఖాద్రి, కిరణ్, ఎల్ల శివుడు పోలీసు బృందాలుగా ఏర్పడి 17న ఇళ్ళలో నేరాలకు పాల్పడే షేక్ అబ్దుల్ రహీమాన్ ఏఅల్తాఫ్ (24) ఫారూఖ్‌నగర్, కల్లూరు, కర్నూలు టౌన్ రాబడిన సమాచారం మేరకు అల్తాఫ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు పోలీస్‌లు తెలిపారు. అతని వద్ద నుండి కర్నూల్ టౌన్, నంద్యాల టౌన్‌లలో గత రెండు సంవత్సరాలుగా తాళం వేసిన ఇళ్ళలో చోరీ చేసిన సుమారు 36 కేసులకు సంబందించి బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అల్తాఫ్ కర్నూల్‌లో పెయింటింగ్ పని చేస్తుండేవాడు. ఇంకా ఇద్దరు పరారీలో ఉన్న దొంగలతో కలిసి రాత్రిళ్ళు టౌన్‌లో తిరుగుతూ, తాళము వేసిన ఇళ్లను గుర్తిస్తూ, వాటిల్లో దొంగతనాలకు పాల్పడేవారని పోలీసులు తెలిపారు.అల్తాఫ్‌ను అరెస్ట్ చేసినప్పుడు అతని నేరం ఒప్పుదల మేరకు ముద్దాయి, ఇంకా ఇద్దరు కలిసి కర్నూలు టౌన్‌లోని 3 టౌన్, 4 టౌన్, కర్నూలు తాలూకా, నంద్యాల 2 టౌన్, నంద్యాల తాలూకా పరిధిలలో 36 కేసులలో దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. దోచుకున్న సొత్తును నిందితుడు అల్తాఫ్ నుండి 43 తులాలు బంగారు నగలు 279.7 తులాలు వెండిని స్వాధీనము చేసుకొని రిమాండ్‌కు తరలిం చారు. ముద్దాయిని గుర్తించి చాక చాక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసిన స్పెషల్ పార్టీ సభ్యులను, ఆ కేసులలో దర్యాప్తు చేసిన సీఐలు మురళీధర్ రెడ్డి, మధుసూదన్ గౌడ్‌లను అభినందిస్తూ, మిగతా పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన చేధించాలని ఎస్పీ జి.బిందుమాధవ్ ప్రత్యేకంగా అభినందించారు.

గజ్జే హళ్లిలో భూమి పూజలు

విశాలాంధ్ర, హొళగుంద : గజ్జెహళ్లిలో శుక్రవారం పల్లె పండగ కార్యక్రమం జరిగింది. టీడీపీ నాయకుడు పూజారి రామలింగ మాట్లాడుతూ ఆలూరు నియజ వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు పల్లె వెలుగు కింద సీసీ రోడ్డుకు భూమి పూజ చేశామని అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పల్లె ప్రగతి వేగంగా జరుగుతుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. వీరభద్ర గౌడ ఆదేశాలతో పల్లెలో ప్రతి సమస్యలు తీరుస్తుంది. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రంగస్వామి, సర్పంచ్ ఏ.నాగమ్మ, బిజెపి కిషన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ సి రామలింగ, ఉప సర్పంచ్ అశోక్, ఏఈ యమునప్ప, ఏపీవోభక్త వస్త్యాలన్, ఈసీసురేష్, టిఏ శ్రీనివాసులు, ఎఫ్ఏ రంజాన్, టిడిపి నాయకులు గిరిమల , పూజారి రామలింగ, నాగిరెడ్డి, డీలర్ బి కే పంపా పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 19, అక్టోబర్ 2024

షికారీలకు నైపుణ్య శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

విశాలాంధ్ర-అనంతపురం: షికారీలకు నైపుణ్య శిక్షణ ఇచ్చి తగు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. శుక్రవారం అనంతపురం పంగల్ రోడ్‌లోని ఆర్డిటి సమ్మిళిత ఉన్నత పాఠశాలలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన పరివర్తన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి మేలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేసినప్పటికీ కొన్ని కారణాలవల్ల కొన్ని గ్రామాలు, ప్రాంతాలు, కమ్యూనిటీలు వివిధ రకాల సమస్యలతో అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితులు ఎదురవుతాయన్నారు. షికారీలు ఊరి మధ్యలో ఉన్నప్పటికీ ఐతిహాసిక కారణాల వల్ల గుర్తింపుకు నోచుకోలేక పోతున్నారన్నారు. అలాంటి సందర్భాల్లో ఆర్డీటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడమే కాకుండా జిల్లా పోలీస్ శాఖ, మరికొందరి దాతల సహకారంతో షికారీలను గుర్తించి వారికి సహాయ,సహకారాలను అందించడం గొప్ప విషయమన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు, ఇంటి పట్టాలు, శాశ్వత గృహాలు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు లేవని వాటిని అందించాలని విజ్ఞప్తి చేశారని, కానీ వాటన్నింటికన్నా ముఖ్యమైన నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలను గురించి మీరు కోరనప్పటికీ మీ అందరికీ ,మీకు అనువైన పనులలో శిక్షణ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు, మగవారి జీవన స్థితిగతులు మెరుగుపడేలా వారికి అవసరమైన అంశాలపై ఒక జాబితాను రూపొందించి నిర్వాహకులు తనకు అందజేస్తే ఆయా అంశాలపై వారికి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. మీరు అడిగిన వన్నీ చేయగలిగినవేనని, కొంత వ్యవధి ఇస్తే అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మీకు ఎంత మేలు చేయాలో అంత మేలు చేస్తామన్నారు. పరివర్తన కార్యక్రమం ద్వారా ఎస్పీ నేతృత్వంలోని పోలీస్ శాఖ చొరవ మరియు సహాయ సహకారాలను అభినందిస్తూ జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేశారు. 14 షికారీ కుటుంబాలకు 6 కేజీల కందిపప్పు, 6 కేజీల రాగులు, 6 కేజీల గోధుమలు, 18 కేజీల బియ్యాన్ని, మూడు లీటర్ల పామ్ ఆయిల్ ప్యాకెట్లను చొప్పున అందించిన తాడిచర్ల గ్రామ ప్రజలకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీనాక్షమ్మ చారిటబుల్ ట్రస్ట్ కు చెందిన కెవి రమణ, బుడ్డప్ప నగర్, ఎన్టీఆర్ కాలనీకి చెందిన షికారీలు, దాతలు, ఆర్ డి టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు న్యాయం చేయాలంటూ ధర్నా

విశాలాంధ్ర-తాడిపత్రి: సివిఆర్టి కళాశాల యాజమాన్యం తప్పిదం వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ధర్నా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని రావివెంకటంపల్లి సమీపంలో ఉన్న సర్ సివి రామన్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదుట మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి టీడీపీ నాయకులు బైఠాయించారు. అనంతరం నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రెడిట్రేషన్ కౌన్సిల్ సభ్యులు వివి జగతి రాజ్, కృష్ణ మురారి పాండే, రతినవేలు అరుముగంలకు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సీవీఆర్టీ కళాశాల అవినీతి, అక్రమాలపై సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థ అంటే విద్యార్థులకు దేవాలయం లాంటిదన్నారు. అలాంటి దేవాలయం లాంటి సీవీఆర్టీ కాలేజీ యాజమాన్యం విద్యార్థులతో అధిక ఫీజులు వసూలు చేస్తూ తమ సర్టిఫికెట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. పరీక్షల సమయంలో హాల్ టికెట్‌లో ఒకరి ఫోటో ఉంటే ఇంకో విద్యార్థి చేత పరీక్షలు రాయిస్తూ అవినీతి, అక్రమాలకు కాలేజీ యాజమాన్యం పాల్పడుతోందన్నారు. విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని నాక్ టీం సభ్యులను కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటమాడుతున్న సివిఆర్టి కళాశాల గుర్తింపు రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని నాక్ టీంను కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

// సంక్షిప్త సమాచారం //

లెప్రసి వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని విజన్ హై స్కూల్ జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు లెప్రసీ వ్యాధిపై శుక్రవారం డిప్యూటీ పారామెడికల్ అధికారి రామచంద్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ చర్మంపై స్పర్శలేని మచ్చలు మందమైనా, మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్ళు కాలు వేళ్ళు వంకర తిరిగి అంగవైకల్యం రావడము ఇలాంటి లక్షణాలుంటే మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను పరీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారి రామచంద్ర, సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, విజన్ స్కూల్ కరస్పాండెడ్ విశ్వనాథ్, విజన్ స్కూల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి

విశాలాంధ్ర-శెట్టూరు: పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఇంచార్జ్ ఎంపీడీవో రఘురామారావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలో శెట్టూరు, అనుంపల్లి గ్రామాల్లో ఉపాధిహామీ పథకం నందు సీసీ రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ రూ.20 లక్షలతో సీసీ రోడ్లు డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు కుమార్, మాజీ జెడ్పిటిసి గురుప్రసాద్, మాజీ ఎంపీపీ చితప్ప పంచాయతీ కార్యదర్శి వ్యాసరావు, టెక్నికల్ అసిస్టెంట్ ఈశ్వరమ్మ బిజెపి నాయకుడు నగేష్, కూటమి నాయకులు గ్రామ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీదుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-యాడికి: శ్రీ దుర్గా దేవి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో శుక్రవారం ఎంపీపీ దంపతులు బొంబాయి ఉమాదేవి, వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు కుమారుడు కృష్ణ కళ్యాణ్ బాబు పాల్గొన్నారు. యాడికి ఎంపీపీ బొంబాయి ఉమాదేవి స్వగ్రామం పెద్దపప్పూరు మండలం ధర్మాపురం గ్రామంలో శ్రీ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మబ్బు సుదర్శన్ రెడ్డి, దూద్‌వలి పాల్గొన్నారు.

జోరుగా సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదు జోరుగా నమోదు అవుతోందని బిజెపి నాయకులు పేర్కొన్నారు. బిజెపి చేపడుతున్న సభ్యత్వ నమోదును మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం బిజెపి నాయకులు వార్డు లలో ఇంటింటికి కి వెళ్తు సభ్యత్వాన్ని నమోదు చేయిస్తున్నారు. శుక్రవారం పట్టణంలోని 1వ వార్డు,28 వ వార్డులలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, జింకా చంద్రశేఖర్, గట్టు, నాగరాజు, పామిశెట్టి రమేష్, జింకా ప్రవీణ్, మంజునాథ్, మల్లికార్జున, రాజా, మహేష్, నాగేంద్ర,అశోక్, రాజేంద్రనగర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారినికే గ్రామసభలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: భూ సమస్యల పరిష్కారినికే గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ మునివేలు తెలిపారు. మండల కేంద్రమైన బొమ్మనహాళ్లోని మండల పరిషత్ కార్యాలయంలో, ఉంతకల్లు గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మునివేలు మాట్లాడుతూ గతంలో జరిగిన భూముల రీసర్వేలో తప్పులుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. భూ విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు, భూమి విస్తీర్ణంలో తేడాలు, ఎల్పీ నంబర్లపై, ఒకే సర్వేనంబర్ లో అన్నదమ్ముల భాగాలను విడిగా చేసుకోవడం, ఒకరి పేరిట ఉన్న భూమి మరోకరి పేరుతో ఆన్లైన్లో చూపించడ వంటి సమస్యలు వచ్చినట్లు తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రవితేజ, వీఆర్వోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని కోన ఉప్పల పాడు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయఅంధత్వనివారణకార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 121మంది విద్యార్థినీ విద్యార్థులలో 11 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. వారికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అంద చేస్తామన్నారు. అవసరమయిన పిల్లలకి 18 మందికి కంటి మందులు ఉచితంగా అందచేశారు. ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎల్ఎస్ పవన్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఎల్ చిన్న ఓబులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్యసాయి మహా సమాధి దర్శనం కోసం కేంద్ర సమాచార, పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి బెంగళూరు నుంచి ఆయన రోడ్డుమార్గంలో డా.ఎల్.మురుగన్ శుక్రవారం శాంతిభవన్ చేరుకున్నారు. శాంతిభవన్ అతిథి గృహంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు. అక్కడ నుండి సత్యసాయి మహా సమాధిని సందర్శించి దర్శనం చేసుకున్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని లింగదహాల్ గ్రామంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, డయేరియా, నిమోనియా రాకుండా తీసుకోవల సిన జాగ్రత్తలు గురించి శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. నీరు కలుషితం కాకుండా చూడాలని నీరు కాచి చల్లార్చి తాగాలని, దోమలు పుట్ట కూడదు -కుట్టకూడదు అన్న నినాదంతో దోమలు పుట్టకుండా డ్రై డే పాటించాలన్నారు. నీటిడ్రమ్ములపై మూతలు పెట్టాలని, రాత్రివేళల్లో దోమతెరలు వాడాలన్నారు.

పల్లె పండగలో అభివృద్ధి కార్యక్రమాలు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండలంలోని మాగే చెరువు, సోమందేపల్లి గ్రామాలలో శుక్రవారం అధికారులు, నాయకులతో కలిసి పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మాగే చెరువు పంచాయతీ లో సర్పంచ్ నరసింహమూర్తి, ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం సుమారు రూ.40 లక్షల విలువచేసే సీసీ రోడ్లు, డ్రైనేజీ కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించారు. మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీలో సప్తగిరి కాలనీలో రూ.20 లక్షల విలువచేసే సీసీ రోడ్, డ్రైనేజీ కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించారు. ఎంపీడీవో మమతాదేవి, ఈ ఓ ఆర్ డి లక్ష్మీనరసమ్మ, ఉపాధి హామీ ఏపీవో సోమశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామాంజి, కన్వీనర్ సిద్ధ లింగప్ప, మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, మాజీ ఎంపీపీ వెంకటేష్ పాల్గొన్నారు.

డి-అడిక్షన్ వార్డును త్వరితగతిన ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-అనంతపురం: డి-అడిక్షన్ వార్డును త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ జగదీష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...డి- అడిక్షన్ వార్డును త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని, అలాగే జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలని, ఎన్ఫోర్స్మెంట్ పక్కాగా చేపట్టాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా ప్రతి పాఠశాల, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వైద్య, ఆరోగ్యం శాఖ వారిని అనంతపురంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తి స్థాయి డి-అడిక్షన్ వార్డును, కౌన్సెలర్లు, పరికరాలు మరియు సిబ్బందితో ఒక వారంలో ఏర్పాటు చేయాలన్నారు. జనరల్ హాస్పిటల్, అనంతపురము ఇన్నోవేషన్, రిపేర్ గురించి ఏపీఎం ఎస్ఐడిసికి లేఖ పంపామని, ఈ నెలలోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. డి-అడిక్షన్ వార్డు లేకపోవడం వలన హిందూపూర్, కర్నూల్ లకు ప్రజలు వెళ్తున్నారని, అందువల్ల త్వరితగతిన డి-అడిక్షన్ వార్డును ఏర్పాటు చేసేందుకు కృషి చేసే విధంగా చూడాలని ఈ విషయమై ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖ మంత్రితో, సెక్రెటరీతో మాట్లాడడం జరిగిందని, ప్రభుత్వం నుండి త్వరితగతిన అనుమతులు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. సీసీ కెమెరాలు సంబంధించి పూర్తి స్థాయిలో పనిచేసే విధంగా చూడాలని, వాటిని ప్రతినిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. విద్యాశాఖకు సంబంధించి అనంతపురంలోని అన్ని విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, డ్రగ్స్ దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యా శాఖ సంబంధించిన ప్రహరీ క్లబ్బులను త్వరితగతిన పూర్తి చేసి వాటి ద్వారా చేపడుతున్న పనులు, కార్యక్రమాల వివరాలకు సంబంధించి నివేదిక ఇవ్వాలని డిఇఒను ఆదేశించారు. గుంతకల్లు రైల్వే జంక్షన్ నందు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల రవాణా జరగకుండా ప్రతిరోజు తనిఖీలు చేసి గట్టి భద్రత చేపట్టాలని గుంతకల్లు రైల్వే శాఖ అధికారులకు ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్‌ల నందు ఆర్టీసీ భద్రతా సిబ్బంది ద్వారా ప్రతినిత్యం పరిశీలిస్తూ ఉండాలని, కార్గో పార్సిల్స్ నందు ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై జిల్లాలో పాఠశాల, కళాశాలలో, గ్రామాలలో వివిధ రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఎక్కడ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాడినట్లు గాని, రవాణా చేసినట్లు తెలిసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, గుంతకల్ రైల్వే డివిజన్ డి.ఎస్.పి హర్షిత, ఆర్డీవో వసంత బాబు, డిటిసి వీర్రాజు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డివి ఈవో వెంకటరమణ నాయక్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి తదితరులు పాల్గొన్నారు.

పల్లె అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉంది

విశాలాంధ్ర-రొళ్ల: రాష్ట్రంలో ఉన్న ప్రతి పల్లె అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తూ అభివృద్ధి వైపు పయనిస్తుందని మండల అధ్యక్షుడు దాసిరెడ్డి,కుంచిటిగా వక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వీఎం పాండురంగప్ప,బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీఎస్ గురుమూర్తి క్లస్టర్ ఇంచార్జ్ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని హెూట్టిబెట్ట, గుడ్డుగురికి రత్నగిరి పంచాయతీలో పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్,ఏపీఓ ఓబులప్ప పంచాయతీ కార్యదర్శులు పరమేష్, రచన ఆర్టిజిఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ, మురళి స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ యోగానంద్, కల్లురొప్పం రవికుమార్, రాజ కుమార్, రంగప్ప ఫీల్డ్ అసిస్టెంట్ నాగేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని మునిమడుగు పంచాయతీలోని చిన్నపరెడ్డి పల్లి ,గ్రామం వద్ద నిర్మించనున్న కల్వర్టుకు శుక్రవారం అధికారులు మరియు కూటమి నాయకులు కలసి రూ.25 లక్షలతో నిర్మించిన కల్వర్టు నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు, అనంతరం ఆడదాకులపల్లి గ్రామం నందు 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు మావుటూరు, పంచాయతీ నందు నిర్మించనున్న సిసి రోడ్డుకు రూ.3లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి నాగులూరు గ్రామం నందు నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు రూ.2 లక్షల నిధులు ఉపాధి హామీ గ్రామీణ అభివృద్ధి ద్వారా మంజూరైన పనులకు పల్లె పండగ కార్యక్రమాన్ని నిర్వహించి ,అధికారులు కూటమి నాయకులు కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు, ఎన్నో ఏళ్ల నుంచి పెండింగ్లో ఉన్న మోటువారి పల్లి, కల్వర్టు నిర్మాణం వలన గ్రామాలకు ఉపయోగముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిన్న వెంకట రాముడు, మాజీ సర్పంచ్ ప్రసాద్,ఉపాధి హామీ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయేంద్ర ప్రసాద్, పంచాయతీరాజ్ డిఇ వెంకటరమణ, ఎంపీడీవో నరేష్, ఏపీ డి.శివానంద నాయక్, ఏఈ వరప్రసాద్, ఏపీ డి జయమ్మ, ఈవో ఆర్ డి శ్రీదేవి, నాగేంద్ర, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

నాయనవారిపల్లిలో పల్లెపండుగ వారోత్సవాలు

విశాలాంధ్ర- శింగనమల: మండల పరిధిలోని నాయన వారి పల్లి గ్రామంలో శుక్రవారం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.10 లక్షల రూపాయలతో గ్రామానికి మంజూరైన సీసీ రోడ్లు నిర్మాణానికి టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ ,గ్రామ సర్పంచ్ రమణమ్మ, టిడిపి నాయకులు గుర్రం లక్ష్మీనారాయణ, ఎంపీడీవో నిర్మల కుమారి, ఈఓఆర్‌డి వెంకటలక్ష్మి, ఏపీవో శ్రీదేవి, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సర్పంచ్ రమణమ్మ, ఎంపీడీవో నిర్మల కుమారిలు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి పరుగులు పెడుతోందని, పల్లెలు అభివృద్ధి చెందాలన్న దృఢ సంకల్పంతో ఎన్‌డిఏ ప్రభుత్వం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లువారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఈసీ దామోదర్, పంచాయతీ కార్యదర్శి ఓబిరెడ్డి, వీఆర్వో నాగేంద్ర, టిడిపి నాయకులు మల్లికార్జున, ప్రసాద్, బాబు, ఆంజనేయులు, జి. పుల్లయ్య, చిన్న ఆది, శ్రీరాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు మహర్దశ, ప్రజలకు తీరనున్న దారి కష్టాలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: వైసీపీ పాలనాలలో గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యంగా వదిలేయడంతో అవి అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పటికి ఎటుచూసిన గుంతల రోడ్లు, మురు గు పేరుకుపోయిన కాలువలే దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం రాకతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాలు కొత్త రూపులు సంతరిం చుకొనున్నాయి. పంచాయతీ స్థాయిలో నాయకులు గ్రామాల్లో పర్యటించి అక్కడి సమస్యలను స్థానిక ఎమ్మెల్యేగా కాలువ శ్రీనివాసులు ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం నుంచి నిధులు మంజూరై అభివృద్ధి పనులకు అడుగులు పడనున్నాయి.కూలీలు ,కార్మికులకు భరోసా గత ప్రభుత్వ పాలనలో కూలీలు, భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పద్దారు .ముఖ్యంగా ఇసుక కొ రతతో గ్రామాల్లో గుత్తేదారులు ఎలాంటి అభివృద్ధి పనులు చేసేందుకు ముందుకు రాలేకపోయారు. తాజాగా కూటమి ప్రభుత్వం కార్మికులకు భరోసా కల్పించింది భవన నిర్మాణ రంగంలో వారికి పని లభించేలా చర్యలు తీసుకుంది. అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈనెల 20వ తేదీ తర్వాత పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటుంది.

గ్రామాలకు మహర్దశ.. బొమ్మనహాళ్ మండలంలోని గోవిందవాడ, దర్గా హెూన్నూర్, బొల్లనగుడ్డం, కలవల్లి, బందూరు ,ఉద్యహాల్ ,సింగేపల్లి, గోనెహాళ్, ఎలంజి, బొమ్మనహాల్, ఉంతకల్, నేమకల్, తదితర గ్రామాల్లో రోడ్లను సిమెంట్ రహదారులుగా మార్చేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయి. పనులను పల్లె పండుగ పేరుతో ప్రారంభించి సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని లక్ష్యం విధించారు.

సకాలంలో పూర్తి చేస్తాం.. మండల పిఆర్ జేఈ జగదీష్ కూటమి ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం డిసెంబర్ నెల ఆఖరికి పూర్తి చేస్తాం.

నేడు నియోజకవర్గంలో ఆరోగ్యశాఖ మంత్రి పర్యటన

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ శని, ఆదివారాలు ధర్మవరం నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు ఆ పార్టీ కార్యాలయ వర్గాలు శుక్రవారం తెలిపాయి. శనివారం ఉదయం 9 గంటలకు బత్తలపల్లి మండలం మాల్యవంతంలో ఎస్సీ బీసీ కాలనీలో కొత్త రోడ్లకు శంకుస్థాపన, 9:30 మాల్యవంతలో నిర్వహించిన పల్లెపండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం, 10 గంటలుకు మాల్యవంతం నుండి అనంతపురంకు బయలుదేరి అనంతపురంలో జడ్పీలో 10.30 నుండి 2:00 గంటల వరకు జిల్లా పరిషత్ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:30 నిమిషాలకు అనంతపురం నుండి బయలుదేరి 3 గంటలు ధర్మవరం చేరుకొని 3 గంటల నుండి 4 గంటల వరకు పార్టీ కార్యాలయంలో నిర్వహించే పార్టీ సభ్యత్వం డ్రైవ్‌పై సమీక్ష సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం 4 నుండి 5:30గంటల వరకు ధర్మవరం రాఘవేంద్ర కల్యాణ మండపంలో హ్యాండ్లూమ్ అండ్ పవర్‌లూమ్ మర్చంట్ అసోసియేషన్ ద్వారా నిర్వహించనున్న సత్కారం కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ముదిగుబ్బలోని టీచర్స్ కాలనీలో నిర్వహించనున్న "పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొంటారు. కాలనీలో కొత్తగా వేయనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన, 11 గంటలకు ముదిగుబ్బ కాకతీయ రెస్టారెంట్ ఎదురుగా ఎంపీపీ ఆదిచే కొత్తగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు. 11:30 ముదిగుబ్బ నుండి బయలుదేరి 12 గంటలుకు తాడిమర్రి మండలం ఏకపాదంపల్లిలో 12:15 నిమిషాలకు మామిడి మొక్కల పెంపకం, మధ్యాహ్నం 12:25 గ్రామం కొత్తగా వేయనున్న సిసి రోడ్డు ప్రారంభోత్సవం, మధ్యాహ్నం 12:40 గంటలకు గ్రామంలోని రచ్చ కట్ట వద్ద నిర్వహించనున్న 'పల్లె పండుగ-పంచాయితీ వారోత్సవాలు' కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు తాడిమర్రి నుండి గొట్లూరు 3:00 గంటలకు చేరుకుని, అక్కడ గొట్లూరులో ఎస్ దబ్ల్యూ పిసి షెడ్ ప్రారంభోత్సవం కార్యక్రమం, తదుపరి 3:50 నిమిషాలకు గొట్లూరు కు చేరుకొని సిసిరోడ్‌కు శంకుస్థాపన, సాయంత్రం 4 గంటలకు గొట్లూరు గ్రామ సచివాలయంలో "పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు" కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపాయి.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షితమైన ప్రసవం

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ప్రసవం సురక్షితమని డా.లక్ష్మీనారాయణ అన్నారు. కూడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జరిగిన గర్భవతులకు క్లినిక్ డే సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ గర్భవతులకు వివిధ రకాలైన పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ప్రతిరోజు సమతుల్యమైన ఆహారం తీసుకుంటేనే కడుపులో బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని, గర్భవతులకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షితమైన ప్రసవం జరుగుతుంది అని, ప్రైవేట్ హాస్పిటల్లో గర్భవతులకు భయభ్రాంతులకు గురిచేసి సాధారణ ప్రసవాన్ని కూడా సిజేరియన్ చేయాలని వేలకు వేలు డబ్బులు గుంజుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రవీంద్ర, యశోద, ల్యాబ్ టెక్నీషియన్ వేణు గోపాల్, ఎంఎల్‌పిహెచ్‌లు జయ, మాధవి, చంద్రకళ రేష్మ, ఏఎన్ఎంలు,సుజాత త్రివేణి, రాధిక, మాధవి, భాను ఆశ కార్యకర్తలు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

పశు వైద్యశాలలో మౌలిక వసతులు కల్పించండి

విశాలాంధ్ర-అనంతపురం: రాష్ట్ర గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట్ల పోతలయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి లింగమయ్యలు స్థానిక కలెక్టరేట్ వద్ద ఉన్న పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు జిపి వెంకటస్వామిని శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రాంతాలలో పశు వైద్యశాలలో అరకురా ఉన్న వైద్యులు కాంపౌండర్లు సరిగా పని చేయక గొర్రెలు మేకలు, పశువులు కాపర్లు ఇబ్బందులకు గురి అవుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సివి హరికృష్ణ, చేతివృత్తిదారుల సమాఖ్య నగర నాయకులు అసితు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై దృష్టి సారించండి..

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఎంపీడీవో పి.విజయలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్స్ తో సమావేశం నిర్వహించారు. శీతాకాలం వస్తున్నందున గ్రామాల్లో ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా పారిశుధ్యంతోపాటు నీటి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను వచ్చేనెల ఒకటో తేదీన సకాలంలో పంపిణీ చేసేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ఆనంద్ కుమార్, హౌసింగ్ ఏఈ లావణ్య తదితరులున్నారు.